క్లుప్తంగా

వంటపాత్రల వితరణ



వంటసామగ్రి వితరణ చేస్తున్న సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి

ఐరాల: కాణిపాకం జెడ్పీ హైస్కూల్‌కు దాతల ఔదార్యం మరువలేనిదని హెచ్‌ఎం చంద్రశేఖ ర్‌నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సత్యంరెడ్డి మధ్యాహ్న భోజనం తయారీకి రూ. 50 వేల విలువ చేసే వంట పాత్రలను హెచ్‌ఎంకు అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరో హించాలని ఆకాంక్షించారు. వసతుల కల్ప నలో భవిష్యత్తులో మరింత సాయం అంది స్తామని హామీ ఇచ్చారు. అనంతరం దాతలను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు సన్మానించారు.

గో సంరక్షణ ట్రస్ట్‌కు విరాళం



రూ.లక్ష విరాళం ఆలయ అధికారులకు ఇస్తున్న దాత కుటుంబ సభ్యులు

కాణిపాకం(యాదమరి): కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి గో సంరక్షణ ట్రస్ట్‌కు పలమ నేరుకు చెందిన దాత గోవిందు గురువారం రూ.లక్ష విరాళాన్ని ఆలయ ఇన్‌స్పెక్టర్ బాబుకు అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. ఆశీ ర్వాద మండపంలో వేదపండితులు ఆశీర్వ చనం పలికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అంద జేశారు.

రేపు చీకూరుపల్లెలో కబడ్డీ పోటీలు

బంగారుపాళెం: మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని చీకూరుపల్లెలో శనివారం కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పాల్గొనదలచిన జట్లు ఈ18వ తేదీ ఉదయం10 గంటల లోపు ప్రవేశ రుసుం 300 రూపాయలు చెల్లించి నమోదు చేసుకోవాలని, క్రీడాకారులకు భోజన సదుపాయం కల్పించి నట్లు తెలిపారు. విన్నర్స్, రన్నర్స్ జట్లకు రూ 21,116, రూ 17,116 నగదు బహుమతి అం దజేస్తామన్నారు. పూర్తి వివరాలకు 86867 46475, 96522 46052 సెల్ నంబర్లను సంప్ర దించాలన్నారు.

ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి



వేరుశనగ పంట నమోదును పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి ప్రవీణ్

తవణంపల్లె: రైతులు సాగు చేసిన ప్రతి పం టనూ నమోదు చేయించాలని తవణంపల్లె వ్యవసాయాధికారి జి. ప్రవీణ్ కోరారు. గురువారం మండలంలోని దిగువ మోదలప ల్లెలో వేరుశనగ పంట ఈ-క్రాప్ నమోదును, తర్వాత ఎగువ మోదలపల్లెలో అగ్గి తెగులు సోకిన వరి పంటను ఆయన పరిశీలించారు. వరిని అగ్గితెగులు, సుడిదోమ ఆశిస్తోందని, అగ్గితెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ ఒక గ్రాము లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాల ని, అలాగే సుడిదోమ నివారణకు ప్రొపా నోఫాస్ మందు 2 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచిం చారు. కార్యక్రమంలో హార్టికల్చర్ అసిస్టెంట్ శ్రీధర్, రైతులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్ పరిశీలన



పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న అధికారులు

పూతలపట్టు: మండలంలో ఎమ్మెల్సీ ఎన్నిక లకు సంబంధించి స్థానిక జెడ్పీ హైస్కూల్‌లోని పోలింగ్ బూత్‌ను గురువారం తహసీల్దార్ విజ యభాస్కర్, ఎస్‌ఐ హరిప్రసాద్ పరిశీలించారు. పోలింగ్ బూత్‌లో అన్ని రకాల వసతులు ఉన్నాయా? లేవా? అని పరిశీలించారు. కార్య క్రమంలో ఎలక్షన్ డీటీ మహేశ్వరి, అధికారులు పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న కారు

- విశాఖ వాసులకు గాయాలు



నుజ్జునుజ్జైన కారు ముందు భాగం

ఐరాల: వేగంగా వెళ్తున్న ఓ కారు అదుపు తప్పి లారీని ఢీకొనడంతో నలుగురికి గాయాలైన సంఘటన శుక్రవారం మండలంలోని చిగర పల్లె నాలుగు లేన్ల జాతీయ రహదారి వద్ద చో టు చేసుకుంది. పోలీసుల కథనం..విశాఖప ట్నానికి చెందిన రాజ్‌కుమార్, భార్య కిరణ్మ యి, కృష్ణకాంత్, భార్య లావణ్య (స్నేహితులు) వీరు తిరుపతి నుంచి కాణిపాకం దర్శనానికి కారులో బయల్దేరారు. కారు అదుపు తప్పి డివై డర్‌ను ఢీకొని అవతలి వైపు వెళ్తున్న లారీని ఢీ కొంది. దీంతో కారులోని నలుగురికి గాయాల య్యాయి. వారిని పోలీసులు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

శ్రీకృష్ణదేవరాయలు స్ఫూర్తితో సేవ



శ్రీకృష్ణదేవరాయులు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

చిత్తూరు రూరల్: శ్రీకృష్ణదేవరాయలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు సేవ చేయడానికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, బలిజ సం ఘం నేతలు అన్నారు. గురువారం చిత్తూరులో బలిజ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల జయంతి పురస్కరించుకుని భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించారు. తొలుత నాగయ్య కళాక్షేత్రం వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయలు, మాజీ ఎంపీ ఆది కేశవులు నాయుడు విగ్రహాలకు పలువురు నాయ కులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, శ్రీకృష్ణదేవరాయలు సం క్షేమ పాలనతో ఆదర్శవంతమైన వ్యక్తిగా నిలిచారని కీర్తించారు. ప్రజా సంక్షేమం కోసం ఆయనను ఆద ర్శకంగా తీసుకుని ప్రజాసేవకు అంకితమవుతామ న్నారు. నగరంలో కాపు భవన్‌కు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేస్తామన్నారు. ర్యాలీలో శ్రీకృష్ణ దేవరాయుల వేషధారణ, గుర్రంపై ర్యాలీ విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో బలిజ సంఘం నేతలు డీకే.శ్రీనివాసులు, కఠారి హేమలత, బద్రి నారాయణ, కాజూరు బాలాజి, చందుకుమార్, తులసిరామ్, ఏఎస్ మనోహర్, రమేష్ నాయుడు, సుధాకర్ నాయుడు, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయుల జయంతి





అరగొండలో శ్రీకృష్ణదేవరాయుల విగ్రహం వద్ద జయంతి వేడుకలు అష్టదిగ్గజ కవులు, శ్రీకృష్ణదేవరాయుల వేషధారణలో విద్యార్థులు

తవణంపల్లె: మండలంలోని అరగొండ పాత బస్టాం డులో శ్రీకృష్ణదేవరాయల జయంతిని ఘనంగా నిర్వహించారు. రాయల విగ్రహానికి పాలాభిషేకం చేసి, గజమాల వేసి ఘన నివాళులు అర్పించారు. శ్రీకృష్ణదేవరాయల సేవలను స్మరించారు. అలాగే అరగొండ బాలుర హైస్కూల్లో విద్యార్థులు శ్రీకృష్ణ దేవరాయులు, అష్టదిగ్గజ కవుల వేషధారణలో ఆక ట్టుకున్నారు. విద్యార్థులు శ్రీకృష్ణదేవరాయలు రచించిన పద్యాలను అనర్గళంగా పఠించారు. పలు వురు వారిని అభినందించారు.

పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వద్దు

- నగర కమిషనర్ అరుణ



2వవార్డులో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్

చిత్తూరు అర్బన్: పారిశుద్ధ్య పనులను క్షేత్రస్థా యిలో పక్కాగా చేయాలని, ఎక్కడా నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని నగర కమిషనర్ జె.అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కమిషనర్ 2వ వార్డు (మురకంబట్టు) పరిధిలో సత్తెమ్మ కోయిల్ వీధి, కరణీకర్ వీధి, మునీశ్వర్ కోయిల్ వీధిలో పర్య టించారు. ఆ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. స్వీపింగ్ ఏ సమయంలో చేస్తున్నారు? ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరిస్తున్నారా, లేదా? కాలువల్లో పూడిక ఏ సమయంలో తీస్తున్నారు? పొదల తొలగింపు, కటింగ్ ఎప్పుడు చేస్తున్నారో..అని ఆరా తీశారు. డంపర్ బిన్లకు, పుష్ కాట్‌లకు మర మ్మతులు చేయించాలని అధికారులను ఆదేశిం చారు. స్థానిక సమస్యలపై కార్పొరేటర్ నవీన్‌తో చర్చించారు. కార్యక్రమంలో ఎంహెచ్‌ఓ డాక్టర్ పి.లోకేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరసింహ, పారి శుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

జగనన్న హౌసింగ్ కాలనీలో సామూహిక గృహ ప్రవేశాలకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని నగర కమి షనర్ ఆదేశించారు. బుధవారం ఉదయం కమిష నర్ తిమ్మసముద్రంలో జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లా డారు. మేస్త్రీలు ఆదివారాల్లో కూడా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఏసీపీ రామకృష్ణుడు, హౌసింగ్ ఏఈ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారం కోసం కృషి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాపు నాయకుడు రమేష్ నాయుడు

చిత్తూరు రూరల్: బహుజనులకు రాజ్యాధికారం కోసం కృషి చేస్తామని కాపునాడు జాతీయ అధ్యక్షుడు తాడివాక రమేష్ నాయుడు పేర్కొ న్నారు. గురువారం చిత్తూరులోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాపు, బలిజలకు రాజ కీయ రంగంలో తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సి ఉందన్నారు. శ్రీకృష్ణదేవరాయలు బహుజనుల ప్రతినిధిగా ప్రజారంజక పాలన చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో బలిజ, కాపు, బహుజన ఐక్యవే దిక రాజ్యాధికారం కోసం కృషి చేస్తుందన్నారు. సమాజంలో 85 శాతం ఉన్న బహుజనులకు అధి కారం అందేలా పోరాటం సాగిస్తామన్నారు. ప్రతి జిల్లాలోను కాపు భవన్ లకు ఐదు ఎకరాలు కేటా యించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో కాపు నాడు ప్రధాన కార్యదర్శి ఆరణి తులసీరామ్, బలిజ సంఘం నేతలు రామ్మూర్తి, కిరణ్, బాలా జి, వరదరాజులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించాలి



మాట్లాడుతున్న జిల్లా గణాంకాధికారి రమేష్‌రెడ్డి

ఐరాల: ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను గర్భి ణులు వచ్చేలా అవగాహన కల్పించి, ప్రోత్సహిం చాలని జిల్లా గణాంకాధికారి రమేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పీహెచ్‌సీలో వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన గర్భవ తులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ, స్థానిక ఆస్పత్రిలో అందిస్తున్న మెరుగైన వైద్య సేవలపై గ్రామీణ ప్రాంతాల్లో గర్భవతులకు అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్య రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పులకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు వివరించాలని సూచించారు. అందరినీ సమన్వయం చేసుకుం టూ సేవలందించాలని వైద్యాధికారి సూచిం చారు. కార్యక్రమంలో సీడీపీఓ నిర్మల, సీహెచ్‌ఓ సుగుణవతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు రేపు

కాణిపాకం(యాదమరి): శివరాత్రి సందర్భంగా కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి అనుబంధ శివాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు తెలిపారు. ఉదయం శివలింగానికి రుద్రాభిషేకం, ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పిస్తామని, రాత్రి గ్రామో త్సవం నిర్వహిస్తామన్నారు.

భూత వాహనంపై శివపార్వతుల కటాక్షం



భూత వాహనంపై విహరిస్తున్న శివపార్వతులు

యాదమరి: స్థానిక శ్రీ ఏకాంబరేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో గురువారం ఉదయం శివలింగానికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేసి భూతవాహనంపై కొలువుదీర్చారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో పురవీధులలో ఊరేగిం చారు. భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పిం చారు. అలాగే రాత్రి దేవదేవేరులు కల్పవృక్ష వాహనంపై విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. తొలుత ఆలయ అలంకార మండపంలో ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, పూజలు చేసి కల్పవృక్ష వాహనంలో కొలువ దీర్చారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, ఉభయదారులు పాల్గొన్నారు.

భక్తిప్రపత్తులతో ధ్వజారోహణం





కాళభైరేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న ధ్వజారోహణం, ఊరేగింపుగా పూజాసామగ్రిని తీసుకొస్తున్న ఉభయదారులు

తవణంపల్లె: మహాశివరాత్రి ఉత్సవాలను పురస్క రించుకుని స్థానిక కాళభైరేశ్వర దేవస్థానంలో గురువారం ధ్వజారోహణం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉభయదారులు సాలె కులస్తులు స్వామికి పూజాసామగ్రి, ప్రసాదాలను ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఆలయంలో మూలవిరాట్ కాళభైరేశ్వర స్వామికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ, పూజలు చేయించి నైవేద్యం సమర్పించారు. అనంతరం అర్చకులు ధ్వజాస్తం భానికి పూజలు చేసి అష్ట దిక్పాలకులను ఆహ్వా నిస్తూ ధ్వజారోహణం కార్యక్రమం నిర్వహిం చారు. తర్వాత ఆలయంలోని మహా శివలింగాన్ని గంధంతో అలంకరించి పూజలు చేశారు. భక్తు లకు తీర్థప్రసాదాలను అందజేశారు.

శేషవాహనంపై కాళభైరేశ్వరుడి విహారం

గురువారం సాయంత్రం శేషవాహనంపై కాళభైరే శ్వర స్వామి కొలువుదీరి పురవీధుల్లో విహరిం చారు. అంతకుముందు ఉభయదారులు జగదీ శ్వర నాయుడు కుటుంబ సభ్యులు మేళతాళాలు, మంగళవాయిద్యాలతో పూజాసామగ్రి, ప్రసాదా లను, పుష్పాలను ఊరేగింపుగా తీసుకొచ్చి సమ ర్పించారు. పల్లకిలో కాళభైరేశ్వరుడు కొలువు దీరారు. ఆలయ ఈఓ వెంకటసుబ్బారెడ్డి పర్యవే క్షించారు.

మహాశివరాత్రి ఉత్సవాల్లో నేడు

శుక్రవారం ఉదయం స్వామి అభిషేకం, ప్రత్యేక పూజలు, రాత్రి నందివాహన సేవ నిర్వహి స్తామని ఆలయ ఈఓ తెలిపారు.

'జగనన్న' రథ సారథులు మీరే!



బంగారుపాళెం : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

- వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు..
- 'మా నమ్మకం నువ్వే జగన్'లో పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు



హాజరైన గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు

బంగారుపాళెం/పూతలపట్టు: గృహసారథులు, సచివా లయ కన్వీనర్లు జగనన్న రథ సారథులని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. గురువారం బంగా రుపాళెం వ్యవసాయ మార్కెట్ యార్డు, పూతలపట్టు లోని ప్రైవేటు కల్యాణ మండలంలో గృహ సారథులకు శిక్షణ, 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం నిర్వ హించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘన త ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుం దన్నారు. ప్రతిపక్షాలకు చెందిన నాయకులు, కార్యకర్త లకు సైతం సంక్షేమ పథకాలు అందించామన్నారు. క రోనా కష్టకాలంలో రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమ పాలన సాగించారన్నారు. గృహ సారథులు, వలంటీర్లతో కలసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమం, అభివృ ద్ధిలో గత ప్రభుత్వానికి, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని కరపత్ర ప్రచారంతో తెలియజే యాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ రామ చంద్రారెడ్డి, సచివాలయ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ కుమార్‌రాజా, ఎంపీపీలు అమరావతి, పూతలపట్టు వైస్ ఎంపీపీలు ద్వారకనాథరెడ్డి, ముర లీకృష్ణ, జెడ్పీటీసీలు దేవిక, సోమశేఖర్, సింగిల్ విండో అధ్యక్షుడు దత్తాత్రేయరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నా రే సోమశేఖర్, కురబ, ఈడిగ, వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు అమరనాథ్, ఎల్లప్ప, మొగిలీశ్వర్, ఎస్సీ, బీసీ సెల్ అధ్యక్షుడు నాగరాజ, దొరస్వామి, రాజారత్నంరె డ్డి, సింగిల్ విండో జయచంద్రారెడ్డి, సర్పంచ్ మాసిలా మణి, నిరంజన్‌రెడ్డి, అమరనాథరెడ్డి, మణి, బాలాజి, ప్రవీణ్, త్యాగరాజ్, నాగరాజ్, షణ్ముగం, యతీష్, తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

నేడు యాదమరి, ఐరాలలో..

యాదమరి/ఐరాల: యాదమరి మండల కేంద్రంలోని శివపార్వతి కల్యాణ మండపంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు, ఐరాల మండలం వైఎస్ గేట్ సమీపంలోని వీరాంజనేయస్వామి ఆలయ ఆవరణలో మధ్యాహ్నం 2 గంటలకు సచివాలయ కన్వీనర్లు, గృ హ సారథులకు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకులు మనోహర్ రెడ్డి, ఐరాల మండల కన్వీనర్ బుజ్జిరెడ్డి తెలిపారు.

మండల సచివాలయ కన్వీనర్‌గా సుధాకర్‌రెడ్డి



సుధాకర్‌రెడ్డిని అభినందిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

పూతలపట్టు: మండల సచివాలయ కన్వీనర్‌గా సుధాకర్‌రెడ్డిని నియమించినట్లు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ప్రకటించారు. ఆయన్ను అభినందించి, శాలువ కప్పి సన్మానించారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరినీ సమ న్వయం చేసుకుని పార్టీకి సేవలు అందిస్తానని సుధాకర్‌రెడ్డి తెలిపారు.

'సజ్జల' దృష్టికి టీచర్ల సమస్యలు



సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన వైఎస్‌ఆర్ టీఎఫ్ నాయకులు

చిత్తూరు కలెక్టరేట్ : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సంబంధించిన పలు అంశాలపై ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డితో చర్చించినట్లు వైఎస్‌ఆర్ టీఎఫ్ రాష్ట్ర నాయకులు రెడ్డి శేఖర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన్ను విజయ వాడలో కలిసి పలు అంశాలను ఆయన దృష్టికి తీసు కెళ్లామన్నారు. వీటిపై ఆయన సానుకూలంగా స్పం దించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌టీఎఫ్ మాజీ ప్రధాన కార్య దర్శి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంబీడీఎల్ కార్మికుల ధర్నా



ఎంబీడీఎల్ ఫ్యాక్టరీ వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

గుడిపాల: మండలంలోని నరహరిపేట డౌన్ వద్ద ఎం బీడీఎల్ ఓరియన్ ఫ్యాక్టరీ కార్మికులు గురువారం ఫ్యా క్టరీ ఎదుట ధర్నా చేశారు. వారు మాట్లాడుతూ, కంపె నీలో కనీస వసతులు కూడా కల్పించడం లేదని, ఏదై నా ప్రమాదం జరిగినా కనీసం ప్రథమ చికిత్స చేయ డానికి కూడా సౌకర్యాలు లేవని నిరసించారు. ఏళ్ల కా లంగా పనిచేస్తున్నా సరైన వేతనాలు ఇవ్వడం లేదని, పర్మినెంట్ చేయడం లేదని, ప్రశ్నించినా, సమస్యలు ని వేదించినా యాజమాన్యం దురుసుగా వ్యవహరిస్తోం దని, అంతేకాకుండా పనుల నుంచి తొలగిస్తామని బెదిరిస్తోందని ఆరోపించారు. అనంతరం ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, తహసీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్‌కు వినతి పత్రం ఇచ్చారు. తమ సమస్యలను ఉన్నతాధికా రుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరారు.

వైద్య విద్యలో గోల్డ్ మెడల్



గోల్డ్‌మెడల్ అందుకుంటున్న నీరజారెడ్డి

చిత్తూరు కలెక్టరేట్ : వైద్య విద్యలో విశేష ప్రతిభ కనబ రచిన తెలుగు విద్యార్థిని నీరజా రెడ్డికి శ్రీ రామయ్య యూనివర్సిటీ ఆఫ్ మెడికల్ సైన్సెస్(బెంగళూరు) గురువారం గోల్డ్ మెడల్ ప్రదానం చేసింది. చిత్తూరుకు చెందిన ఆమె రామయ్య యూనివర్సిటీలో రీనల్ రీ-ప్లే స్మెంట్ థెరపీ డయాలసిస్ టెక్నాలజీ నాలుగేళ్ల కోర్సు పూర్తి చేసింది. ఆమె విశేష ప్రతిభకుగాను ఈ పురస్కా రానికి ఎంపిక చేశారు. గురువారం బెంగళూరు యూని వర్సిటీలో జరిగిన కార్యక్రమంలో డీఆర్‌డీఓ సెక్రెటరీ సతీష్ రెడ్డి చేతుల మీదుగా బంగారు పతకాన్ని ఆమె అందుకున్నారు. ప్రస్తుతం మణిపాల్ యూనివర్సిటీ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఎంఎస్ చేస్తోంది. వైద్యశాస్త్రం లో ఆధునిక టెక్నాలజీని తెలుసుకోవాలని ఉద్దేశంతోనే ఈ కోర్సును ఎంపిక చేసుకున్నానని, దీంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే తన ఉద్దే శమని నీరజారెడ్డి చెప్పారు.

ధ్యానంతో ప్రశాంత జీవితం

చిత్తూరు కలెక్టరేట్ : ప్రశాంత జీవితానికి ధ్యానం ఎం తో దోహదం చేస్తుందని విజయం విద్యాసంస్థల చైర్మన్ తేజోమూర్తి అన్నారు. సిద్ధ సమాధి యోగా వ్యవస్థాపకులు యోగా రుషి ప్రభాకర్ 9వ వర్ధంతిని యోగాచార్యులు నరేంద్ర ఆధ్వర్యంలో నిర్వహిం చారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తేజోమూర్తి, యోగాచార్యులు నరేంద్ర మాట్లాడారు. రుషి ప్రభాకర్ ఆశయాలైన ఆదర్శ ప్రపంచం నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలన్నారు. ప్రేమ, సేవ, క్షమ సద్గుణా లతోపాటు ప్రాణాయామం, ధ్యానం, ఆహారపు అలవాట్లు, విలువలతో కూడిన ఆధ్యాత్మికతను అలవ రచుకోవాలని కోరారు. అనంతరం అన్నప్రసాద విత రణ చేశారు. కార్యక్రమంలో బ్రహ్మయ్య, జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో అప్రమత్తం

చిత్తూరు కార్పొరేషన్: వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతు న్న దృష్ట్యా క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉం డాలని ట్రాన్స్‌కో రూరల్ ఈఈ హరి సూచించారు. గు రువారం తన కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్షించారు. ప్రతి లైన్ ఇన్‌స్పెక్టర్ పది ట్రాన్స్‌ఫార్మర్ల పరిధిలో సరఫరాను సమీక్షిస్తుండాలన్నారు. వ్యవసా య మీటర్లకు సంబంధించి రైతుల వివరాలను ఆన్‌లై న్‌లో ఉన్నతాధికారులకు పంపాలన్నారు. ట్రాన్స్‌ఫార్మ ర్లు కాలిపోతే తక్షణమే మార్చాలన్నారు. వ్యవసాయ సర్వీసులకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ ఇవ్వాల న్నారు. ఏనుగులు వచ్చే డేంజర్ ఏరియాలను గుర్తించి నివేదికను ఇవ్వాలన్నారు. సెక్షన్ల పరిధిలో తరుచూ చె ట్లకొమ్మలు, తీగలను తొలగించాలన్నారు. కార్యక్ర మంలో డీఈలు హేమకుమార్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మొగిలీశ్వరస్వామి ధ్వజారోహణ





మొగిలి శివాలయంలో ధ్వజపటాన్ని ఎగురవేస్తున్న అర్చకులు, హంస వాహనంపై మొగిలీశ్వరస్వామి

బంగారుపాళెం: మొగిలి మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా గురువారం ధ్వజారోహణ కార్యక్ర మాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం శ్రీకామాక్షి సమేత మొగిలీశ్వరస్వామికి అభిషేక పూజల అనంతరం కలశస్థాపన చేశారు. ఆలయం ఎదురుగా ఉన్న ధ్వజస్తం భాన్ని ఆలయ ప్రధాన అర్చకుడు రెడ్డెప్ప గురుకుల్ బృం దం ఆధ్వర్యంలో అర్చకులు పవిత్ర జలంతో శుద్ధిచేసి శా స్త్రోక్తంగా పూజలు చేశారు. శివయ్య బ్రహ్మోత్సవాల ఆరం భానికి సూచనగా సకల దేవతలను ఆహ్వానిస్తూ ధ్వజ పటాన్ని ఎగురవేశారు. బంగారుపాళ్యానికి చెందిన గోమతి స్పిన్నింగ్ మిల్లు యాజమాన్యం ఉభయదా రులుగా వ్యవహరించింది.

హంస వాహనంపై ఊరేగిన మొగిలీశ్వరుడు

గురువారం రాత్రి కామాక్షి సమేత మొగిలీశ్వరస్వామి హం స వాహనంపై కొలువుదీరి భక్తులకు అభయమిచ్చారు. సాయంత్రం అలంకార మండపంలో స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి హంస వాహనంపై కొలువుదీర్చారు. మేళతాళాలు, మగళ వాయిద్యాల నడుమ ఆలయ మాడ వీధుల్లో ఉరేగించారు. అధిక సంఖ్యలో భక్తుల దర్శించుకు న్నారు. మండల కరణం సంక్షేమ సంఘం ఉభయదారు లుగా వ్యవహరించింది. కార్యక్రమంలో ఆలయ ఈఓ మునిరాజ, వంశపారంపర్య ధర్మకర్త విజయకుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు అధికార నంది, సింహ వాహన సేవలు

శుక్రవారం ఉదయం అధికార నందివాహనం, రాత్రి సిం హవాహన సేవ కార్యక్రమాలను నిర్వహించనున్నారు.